RNI NO. APTEL/2006/18110

నిజామాబాద్



ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

# ప్రజాగళం

తెలుగు దినపత్రిక

శుక్రవారం 17 -04-2026

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు :కలెక్టర్ ఇలా త్రిపాఠి.

- పసుపు రైతులకు మేలు చేకూర్చడమే ధ్యేయంగా పని చేస్తున్నామని వెల్లడి.
- అట్టహాసంగా ప్రజా పాలన
- ప్రగతి ప్రణాళిక మండల సభలు.

2 లో



కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే...

# రైతులకు ఇబ్బందులు

- వెంటనే పసుపుకు మద్దతు ధర ప్రకటించాలి.
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి.




4 లో




# ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం.

పోలీస్ కమీషనర్ సాయి చైతన్య వెల్లడి.
ఆటో ,అ అంబులన్స్ డ్రైవర్స్ కు అవగాహన కార్యక్రమం.

3 లో

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....
ప్రజాగళం
తెలుగు దినపత్రిక
శుక్రవారం
17 -04-2026

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు : కలెక్టర్ ఇలా త్రిపాఠి.

నిజామాబాద్, ఏప్రిల్ 16 (ప్రజా గళంప్రతినిధి): అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ కార్యక్ర మాలలో అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం సిరి కొండలోని ఎ.జీ.దాస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మండల సభలో కలెక్టర్ పాల్గొన్నారు. జయ జయహే తెలంగాణ రాష్ట్ర గేయంతో సభకు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్న లబ్ధిదారుల వివరాలను ఒక్కో పథకం వారీగా అధికారులు వెల్లడించడం ద్వారా పథకాల అమలులో పారదర్శకతను చాటారు. రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్ల పథకం, గృహ జ్యోతి, చేయూత పథకం, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ తదితర వాటి ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలు చదివి వినిపించారు. పలువురు లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల చేకూరిన ప్రయోజనాల గురించి సభలో తమ అభిప్రాయాలు తెలియజేస్తూ రాష్ట్ర ప్రభు త్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మునుముందు అమలు చేయనున్న పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ, రాష్ట్ర ప్రగతి, సంక్షేమంలో వారిని భాగస్వామ్యం చేయాలన్న సంక ల్పంతో ప్రభుత్వం "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని అన్నారు. ప్రభుత్వం రైతు భరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500/-కి గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్), కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్, చేయూత పథకం కింద పెన్షన్ లు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయడం జరుగుతోందని అన్నారు.

ఇంకనూ అర్హులైన వారు మిగిలి ఉంటే, ఆయా పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని భరోసా కల్పించారు. తొలివిడత ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు తుది దశకు చేరాయని, త్వరలోనే ప్రభుత్వం రెండవ విడత కింద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయనుందని అన్నారు. గుడిసెలు లేని తెలంగాణగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా గుడిసెలలో నివసిస్తున్న వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరీలో మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు చేయనుందని అన్నారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న యంత్రలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ పథకం కింద కల్టివేటర్లు, రోటవేటర్లు వంటి వ్యవసాయ యంత్ర పరికరాలను ప్రభుత్వం సబ్సిడీపై సమకూరుస్తోందని అన్నారు. రైతులకు లాభదాయకంగా ఉండేలా ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ (ఎఫ్.పీ.ఓ)లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మహారాష్ట్రలోని బారామతి ప్రాంత రైతులు ఎఫ్.పీ.ఓలను ఏర్పాటు చేసుకుని, నూతన విధానాలలో పంటలను సాగు చేయడం ద్వారా ఆర్థికంగా ఎంతో వృద్ధి సాధించారని అన్నారు. జిల్లా రైతాంగం కూడా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటిస్తూ సేద్యపు రంగంలో ప్రగతి సాధించాలని, ఈ దిశగా ప్రభుత్వం రైతు వేదికల ద్వారా అమలు చేస్తున్న రైతు నేస్తం కార్యక్రమాలలో పాల్గొని పంటల సాగు విషయమై సలహాలు, సూచనలు పొందాలని కలెక్టర్ సూచించారు.

**పసుపు రైతులకు మేలు చేకూర్చడమే ధ్యేయం.**

కాగా, పసుపు రైతుల ప్రయోజనాలను పరిరక్షిస్తూ, వారికి మేలు చేకూర్చడమే ధ్యేయంగా జిల్లా యంత్రాంగం చిత్తశు ద్ధితో కృషి చేస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులకు భరోసా కల్పించారు. రైతులకు గిట్టుబాటు ధర లభించాలనే ఉ ద్దేశ్యంతో స్థానిక మార్కెట్ యార్డులో పసుపు అమ్మకాలలో బహిరంగ వేలం విధానాన్ని అమలు చేయడం జరిగిందని అన్నారు. పసుపు పంట క్వింటాలుకు సగటున రూ. 16,000 ధర లభిస్తోందని తెలిపారు. రైతులు ఎలాంటి అపో హలకు గురి కాకూడదని, వారి ప్రయోజనాలకు విఘా తం కలుగకుండా చూస్తామని కలెక్టర్ సూచించారు. ఇదిలాఉండగా, సభలో పాల్గొన్న రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ మండలంలో నెలకొని ఉన్న పలు సమస్యలను ప్రస్తావించగా, వాటి పరిష్కారం విషయమై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ సభలో మండల ప్రత్యేక అధికారి నాగూరావు, ఎంపీడీఓ మనోహార్, తహసీల్దార్ రవీందర్ రావు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



# కాస్ బాగ్ తండాలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



నిజామాబాద్ రూరల్ , ఏప్రిల్ 16( ప్రజాగళం ) నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం మోపాల్ మండలంలోని కాస్ బాగ్ తండా గ్రామ పంచాయతీలో గురువారం సర్పంచ్ సదా సింగ్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి నాయకత్వన రూరల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సొసైటీల ద్వారా వడ్లను కొనుగోలు చేసి రైతన్నలకు సకాలంలో డబ్బులు చెల్లిస్తున్నామన్నారు. తండాలోని రైతులు సొసైటీల ద్వారానే వడ్లను అమ్మాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మోపాల్ సొసైటీ కార్యదర్శి నగేష్, కాస్ బాగ్ తండా ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....
ప్రజాగళం
తెలుగు దినపత్రిక
శుక్రవారం
17 -04-2026

# ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం.

## పోలీస్ కమీషనర్ సాయి చైతన్య వెల్లడి. ఆటో ,అ అంబులన్స్ డ్రైవర్స్ కు అవగాహన కార్యక్రమం.



నిజామాబాద్ క్రైమ్ ఏప్రిల్ 16 (ప్రజా గళం): ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు కృషి చేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నియంత్రించడం, ప్రజల్లో ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యతాభావం పెంపొందించడం లక్ష్యంగా "అరైవ్ అలైవ్ " కార్యక్రమాన్ని ఏప్రిల్ 13 నుండి 18 వరకు జిల్లావ్యాప్తంగా విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం 4వ రోజు నిజామాబాద్ నగరంలోని రైల్వే స్టేషన్ ప్రాంతంలో ఆటో డ్రైవర్లు , అంబులెన్స్ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం లో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు ప్రతి ఒక్కరి ద్వారా రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రజల్లో డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం "అరైవ్ అలైవ్ " కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అతివేగం , మద్యం సేవించి వాహనం నడపడం , డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం , ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వంటి అంశాలేనని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనం నడిపి , తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని, అలాంటి సంఘటనలు కుటుంబాలకు తీరని నష్టాన్ని కలిగిస్తాయని తెలియజేసారు. కోవిడ్ సమయంలో జిల్లా వ్యాప్తంగా దాదాపు 200 మంది మృతిచెందగా 2025లో జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల వలన 302 మంది తమ ప్రాణాలను కోల్పోయారని తెలియజేశారు. కావున రోడ్డు ప్రమాదాలు గణనీయంగా పెరిగి మరణాలు జరుగుతున్న కారణంగా ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం కృషి చేయాలని సూచించారు .కృషి అనేది ప్రతి ఒక్క డ్రైవర్ నుండి మొదలవ్వాలని తెలియజేశారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్ లో ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని హాస్పిటల్ కు తరలిస్తారో , అతనికి ప్రభుత్వం నుంచి ప్రోత్సహించుట కోసం సహార్వీర్ పథకం కింద ఉండేటటువంటి 25 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలు తెలియజేసేటటువంటి పాంప్లెంట్లు పోస్టర్లను విడుదల చేసారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి ఉమామహేశ్వరరావు , నిజామాబాద్ ఇన్చార్జి ఏసిపి రాజా వెంకటరెడ్డి , ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ , , ట్రాఫిక్ సిఐ ప్రసాద్ , ట్రాఫిక్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ వినోద్ , టౌన్ వన్ ఎస్ హెచ్ ఓ శ్రీ రఘువీర్ , రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ శ్రీ వి.వి సుబ్బారావు , మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీ కిరణ్ కుమార్ , జి. ఆర్.పి ఎస్ హెచ్ ఓ లింబాద్రి , టౌన్ వన్ ఎస్సై సుమలత , 34వ డివిజన్ కార్పొరేటర్ బంటు ప్రీతి ప్రవీణ్ కుమార్, ఆటో డ్రైవర్లు అంబులెన్స్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



## మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ రాష్ట్ర కమిటీలో అయ్యాల సంతోష్ కి స్థానం.

బాన్సువాడ, ఏప్రిల్ 16, ప్రజాగళం. మాలల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర కమిటీలో బాన్సువాడకు చెందిన అయ్యాల సంతోష్కు స్థానం లభించింది. విద్య, ఉద్యోగం, ఉపాధి రంగాల్లో మాలల అభివృద్ధి కోసం ఆయన చేస్తు న్న కృషిని గుర్తించి రాష్ట్ర నాయకత్వం ఈ బాధ్యతను అప్పగించింది.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కె. కృష్ణయ్య ప్రధాన కార్యదర్శిబి.చెన్నయ్య, రిటైర్డ్ ఎస్పీ జాన్ వెస్లీ కి అయ్యాల సంతోష్ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలి పారు.తనపై నమ్మకం ఉంచిన నాయకత్వానికి తగిన విధం గా బాధ్యతలు నిర్వర్తిస్తానని చెప్పారు.అలాగే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు మహాత్మా జ్యోతిరా వు పూలే సూచించిన సమా నత్వం,సామాజిక న్యాయం లక్ష్యాల సాధన కోసం నిరం తరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....
ప్రజాగళం
తెలుగు దినపత్రిక
శుక్రవారం
17 -04-2026

# కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే రైతులకు ఇబ్బందులు

## వెంటనే పసుపుకు మద్దతు ధర ప్రకటించాలి. : జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి.



నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 16 (ప్రజా గళం) కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి ఆరోపించారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి విలేకరుల సమావేశంలో కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా నగేష్ రెడ్డి మాట్లాడుతూ పసుపు రైతులకు ఆన్లైన్ సాఫ్ట్వేర్ పాయింట్ టూ ద్వారా వచ్చిన ఇబ్బందులను పూర్తిగా వివరించారు. 2004 నుంచి 2014 వరకు నేను మార్కెట్ కమిటీ చైర్మన్ గా కొనసాగిన సమయంలో ఎన్నో ఇబ్బందులు వచ్చిన వాటిని సమయస్పూర్తితో పరిష్కరించడం జరిగిందని, 2014లో ఉమ్మడి రాష్ట్రంలో ఆన్లైన్ తీసుకువచ్చి రాష్ట్రంలో దేశంలో ఎక్కడైనా కొనుక్కునే అవకాశం కల్పించాలని. ఆన్లైన్ వస్తే రైతులకు మద్దతు ధర వస్తుందా లేకుంటే నష్టపోతారా అనే భయం ఉన్నప్పటికీ మొదటగా నిజామాబాద్ లో ఆన్లైన్ పద్ధతి తీసుకురావడం జరిగిందని, 2014 తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ అధికారం కోల్పోయిన తర్వాత 2016లో కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్లో పాయింట్ జీరో పద్ధతిలో ప్రవేశ పెట్టడం జరిగిందని, ఆన్లైన్ పద్ధతి ప్రవేశపెట్టిన మొదట ఎన్నో ఇబ్బందులు రావడం జరిగిందని రెండు సంవత్సరాలు దానిని సవరించడానికి సమయం తీసుకుందని ఆయన అన్నారు. దేశంలనే 10 లక్షల క్వింటాళ్ల పసుపు వచ్చే పెద్ద మార్కెట్ నిజామాబాద్ మార్కెట్ అని, నిజామాబాద్ మార్కెట్ కు సాంగ్లీ, ఈరోడ్ మార్కెట్లతో పోటీ ఉంటుందని, ఆ మార్కెట్లలో ఉన్న ధరల కంటే ఎక్కువ ధర ఇక్కడ వచ్చే విధంగా పోటీ పడాల్సి ఉంటుందని, ఒక సందర్భంలో రైతులు నిజామాబాద్ మార్కెట్లో తక్కువ ధర ఉంది సాంగ్లీలో ధర ఎక్కువ ఉంది అని ధర్నా చేసిన సమయంలో అప్పుడు ఉన్న కలెక్టర్ ఆధ్వర్యంలో సాంగ్లీ లో ఏ విధంగా పసుపు వస్తుంది అని నిజామాబాద్ లో ఏ విధంగా వస్తుంది అని తెలుసుకోవడానికి ఇక్కడి నుండి రెండు బస్సుల నిండా రైతులను మీడియా మిత్రులను తీసుకొని సాంగ్లీ వెళ్లడం జరిగిందని, సాంగ్లీలో 3000 కంటే క్వింటాల కంటే ఎక్కువ పసుపు రాదు అని నిజామాబాద్ మార్కెట్లో సీజన్ బట్టి రోజుకు 50 వేల నుండి 60 వేల క్వింటాళ్ల పసుపు వస్తుంది అని, సాంగ్లీలో కేవలం శాంపిల్ ను బట్టి మాత్రమే రేటును నిర్ణయిస్తారని,గ్రేడ్ లేకుండా కమిషన్ నిర్ణయం తీసుకుంటుందని, కానీ ఇక్కడి మార్కెట్లో కుప్పలు పోయడం జరుగుతుందని, 2009లో సాంగ్లీ లో 16 వేల రూపాయల మద్దతు ధర ఉంటే నిజామాబాద్ లో 10 నుండి 12000 మాత్రమే ఉండేదని, ఇక్కడ పచ్చి, మీడియం, ఎండినది మూడు రకాల పసుపు వస్తుందని, దేనికి ఏ విధంగా ధర నిర్ణయించాలని ఆలోచనతో మూడు వేర్వేరు స్థానాలలో కుప్పలు పోయించడం జరిగిందని, దీని ద్వారా సాంగ్లీ కంటే ఎక్కువగా 17 వేల రూపాయలు క్వింటాల్కు ధర కల్పించడం జరిగిందని నగేష్ రెడ్డి అన్నారు. 2009లో తులం బంగారం 18 వేల రూపాయలు ఉంటే క్వింటాల్ పసుపు ధర 17వేల రూపాయలు వచ్చిందని ఆ విధంగా మార్కెట్ కమిటీని అభివృద్ధి చేయడం జరిగిందని ఆయన అన్నారు. 2016లో పాయింట్ జీరో తో ఆన్లైన్ సాఫ్ట్వేర్ పద్ధతిని ప్రారంభించడం జరిగిందని రెండు నెలల క్రితం వరకు అదే సాఫ్ట్వేర్ కొనసాగిందని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 0.2 కు తీసుకురావడం జరిగిందని గతంలో ఉన్న కాంట్రాక్టర్ తో ఒప్పందం అయిపోవడంతో వేరే వారికి చేయడం ద్వారా సాఫ్ట్వేర్లు నిజామాబాద్ మార్కెట్ ను ఇంక్లూడ్ చేయకుండా బీజేపీ కుట్ర చేసిందని, పసుపు బోర్డు నిజామాబాదులో ఉన్నప్పటికీ ఎందుకు నిజామాబాద్ మార్కెట్ ను సాఫ్ట్వేర్లు ఇంక్లూడ్ చేయలేదని బీజేపీ నాయకులను నగేష్ రెడ్డి ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యపు పనికి మా మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కడే ఉంటూ సాంగ్లీ మార్కెట్లో ఉన్న ధరను ఇక్కడ ఇప్పించడానికి ప్రయత్నం చేస్తున్నారని , ప్రస్తుతం సాంగ్లీ మార్కెట్లో ఉన్న రేటు నిజామాబాద్లో కొనసాగుతుందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని వెంటనే కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సాఫ్ట్వేర్ 0.2 లో నిజామాబాద్ మార్కెట్ ఇంక్లూడ్ చేయాలని డిమాండ్ చేశారు. కానీ అలా చేయకుండా రైతులను రోడ్ల మీదికి తెచ్చి రాష్ట్ర ప్రభుత్వంపై నిందలు వేయడం సరైనది కాదన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం రైతులకు నల్ల చట్టాలను తీసుకురావడం జరిగిందని, పంజాబ్ రైతులు నిరంతరం పోరాటం చేయడం ద్వారా వాటిని వెనక్కి తీసుకోవడం, అదేవిధంగా ప్రస్తుతం అమెరికాతో వాణిజ్య ఒప్పందం పెట్టుకోవడం ద్వారా దేశ రైతులు నష్టపోవడం జరుగుతుంది అని, అమెరికాలో వేల ఎకరాల మొక్కజొన్న సాగు చేస్తారని ఒక ఎకరాకు 80 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని, అటువంటి దానిని జీరో టాక్స్ ద్వారా మన దేశానికి దిగుమతి చేస్తున్నారని ఇక్కడున్న మొక్కజొన్న ఎటు పోవాలని, దీని ద్వారా రైతులు నష్టపోతారని కావున వెంటనే వాణిజ్య ఒప్పందాన్ని ఉపసంహరించుకోవాలని నగేష్ రెడ్డి అన్నారు. ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా ధర్నా చేసే జైల్లో పెడితే అనంతరం జిల్లా కేంద్రంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్ సత్య గ్రహ దీక్ష చేయడం జరిగింది ని, వెంటనే వాణిజ్య ఒప్పందం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా అరవింద్ నిజామాబాద్ లో పసుపు బోర్డు తెచ్చానని గొప్పలు చెప్పుకుంటున్నాడని పసుపు బోర్డు ద్వారా రైతులకు నిజంగా లాభముంటే ఎందుకు పసుపు రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారో అరవింద్ చెప్పాలని ,పసుపు బోర్డు ద్వారా రైతులకు వచ్చే లాభాలు ఏమీ లేవని పసుపుకు మద్దతు ధర కల్పిస్తే రైతుకు లాభాలు ఉంటాయి కాబట్టి వెంటనే కేంద్ర ప్రభుత్వం పసుపు కు మద్దతు ధర ప్రకటించేలా అరవింద్ కేంద్రంలో కొట్లాడాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ,డిసిసి ఉపాధ్యక్షులు శరత్ కుమార్,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు యాదగిరి,కార్పొరేటర్లు ప్రవీణ్ గౌడ్,పంచరెడ్డి చరణ్, ఎర్రం గంగాధర్,అమర్ సింగ్,నరేందర్, హరిచంద్, డిసిసి ప్రధాన కార్యదర్శి రవి,జిల్లా ఫిషరీస్ చైర్మన్ శ్రీనివాస్,మాజీ కార్పొరేటర్ శివ,టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వినయ్,టౌన్ ఎస్టి సెల్ అధ్యక్షులు సుభాష్ జాదవ్,సంగెం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....
ప్రజాగళం
తెలుగు దినపత్రిక



# యూజీడీ పనుల్లో పనుల్లో వేగం పెంచాలి.

## పనులను పర్యవేక్షించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా.

నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 16 ( ప్రజా గళం) అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి ఇంటి నుంచి ఇచ్చే కనెక్షన్ల పనుల్లో వేగం పెంచాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. నగరంలోని 24వ డివిజన్ గాయత్రి నగర్ లో గురువారం యూజీడీ అనుసంధాన పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన చోట మున్సిపల్ పబ్లిక్ హెల్త్ శాఖ ఆధ్వర్యంలో కనెక్షన్ లు ఇస్తున్నారన్నారు. నగరవాసులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అయితే పనులు నాణ్యతతో చేపట్టాలని, ఇంటి యజమానులకు భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సరైన పద్ధతిలో పనులు పూర్తి చేయాలన్నారు. అధికారులు కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. పనులు చేసే బృందాలని పెంచాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు ఇపకాయల సుమిత్రా కిషోర్, మఠం పవన్, చింతకాయల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఉషోదయ కాలేజీలో విద్యార్థుల ప్రభంజనం,ఫిదా అయిన సీపీ!

## బోధన్ ఉషోదయ మహిళా కళాశాల ఇంటర్ విద్యార్థినుల ప్రతిభను అభినందించిన నిజామాబాద్ సీపీ సాయి చైతన్య.

### ప్రతి ఒక్కరు తప్పని సరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలి : సిపి

బోధన్ ప్రతినిధి,ఏప్రిల్ 16: (ప్రజా గళం) బోధన్ పట్టణంలోని ఉషోదయ కళాశాలవిద్యార్థుల ప్రభంజనంతో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సా యి చైతన్య ఫిదా అయ్యారు.బోధన్ లోని ఉషోద య ఇంటర్మీడియట్ మహిళా కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సీపీ సాయి చైతన్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ..ఎంపీసీ,బైపీసీ,సీఈ సీ,ఎంఈసి తదితర కోర్సులలో అత్యుత్తమ మార్కులు సంపాదించిన విద్యార్థిని విద్యార్థులకు కాలేజీలో ఘనం గా సన్మానించి అభినందించారు.ఉషోదయ ఇంటర్ మహిళా విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సంపాదిం చడం ఎంతో అభినందనీయమని భవిష్యత్తులో అనేక ర్యాంకులు సాధించి కాలేజీకి మంచి పేరు తీసుకురావా లని ఆకాంక్షించారు.విద్యార్థులు ఎల్లవేళల తల్లిదండ్రు లు కన్నటువంటి కలలను నిజం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,తల్లిదండ్రులు కలలు నిజం చేసినప్పుడే మన చదువుకు సార్ధకత అవుతుందని తెలిపారు.విద్యార్థులు చిన్నప్పటి నుండి కష్టపడే గుణం ఉన్నప్పుడే త్వరితగతిన భవిష్యత్తులో మంచి ఉద్యో గాలు స్థిరపడతారని తెలిపారు.విద్యార్థులకు చిన్నప్ప టి నుంచే కష్టపడేటటువంటి గుణం ఉండాలని అప్పుడే అనుకున్నటువంటి లక్ష్యాన్ని సాధింస్తారని తెలిపారు. అనంతరం రమాకాంత్ ఫంక్షన్ హాల్ యందు కాలేజీ అన్వాల్ డే సెలెబ్రేషన్స్ పాల్గోని అందులో విద్యార్థిని విద్యార్థులతో ట్రాఫిక్ నిబంధనకు సంబంధించినటు వంటి అరైవ్-అలైవ్ కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనల ను పాటించాలని,రోడ్డు భద్రతా నియమాలు పాటించి నప్పుడే యాక్సిడెంట్లు తగ్గుదల పడతాయని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సూచించారు.విద్యార్థులు చెడుమార్గానికి దూరముగా ఉండాలని,డ్రగ్స్ నియంత్ర ణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అలాగే











నేరాల నియంత్రణకు కూడా విద్యార్థి దశ నుండే కృషి చేయా లని తెలిపారు.ఈ సందర్భంగా ఉషోదయ డిగ్రీ కాలేజీ చైర్మన్ ప్రకాష్,డైరెక్టర్ దుష్యంత్,బోధన్ ఎసిపి.శ్రీనివాస్, బోధన్ ఎస్.హెచ్.ఓ వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....
ప్రజాగళం
తెలుగు దినపత్రిక
శుక్రవారం
17 -04-2026

# కీటక జనిత వ్యాధులపై సమీక్ష.

## వ్యాధుల నియంత్రణపై దృష్టి సారించాలని డిఎంహెచ్ఓ ఆదేశాలు.



నిజామాబాద్ వైద్య విభాగం ఏప్రిల్ 16( ప్రజా గళం ): వ్యాధుల నియంత్రణపై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని రాజశ్రీ సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 16వ తేదీ నుండి మే 15వ తేదీ వరకు కీటక జనిత వ్యాధుల నియంత్రణ, వడదెబ్బ నియంత్రణ, టీవీ ముక్తభారత్ పై కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారని డాక్టర్ బి రాజశ్రీ తెలిపారు. . ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖలోని కీటక జనిత వ్యాధుల నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో డీఎంహెచ్ఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కీటక జనిత వ్యాధుల నియంత్రణపై గురువారం సమీక్ష సమావేశం జరిగినట్లు డిఎంఓ డాక్టర్ వినయ్ కుమార్ తెలియజేశారు .ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డి ఎం హెచ్ ఓ డాక్టర్ బి రాజశ్రీ హాజరై నారు ,ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ కీటక జనీత వ్యాధుల నియంత్రణ విభాగంలో ఉన్నటువంటి అన్ని కాంపోనెంట్స్ ను మలేరియా ,ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు వంటి అన్ని రకాల వ్యాధులపై సమీక్ష నిర్వహించారు. కీటక జనీత వ్యాధుల నియంత్రణ లో భాగంగా పనిచేసే సబ్ యూనిట్ అధికారులు, పర్యవేక్షక అధికారులు, ల్యాబ్ టెక్నీషియన్లు వారి వారి విధుల్లో నాణ్యమైన సేవలు అందిస్తూ యాక్టివ్, పాసివ్ ఆర్ డి టి ని పెంచాలన్నారు. అదేవిధంగా ఐ హెచ్ ఐ పి మలేరియాపోర్టల్ లో నిరంతరం ఎంట్రీ చేయాలని అన్నారు. వీ4 అబ్స్ట్రాక్ట్ రిపోర్టును ఆన్లైన్లో ఎంట్రీ చేయాలని తెలియజేశారు. ఫ్రైడే డ్రై డేను పకడ్బందీగా నిర్వహిస్తూ ముందస్తు ప్రణాళికను మరియు వారం వారం రిపోర్ట్స్ను సమర్పించాలని తెలియజేశారు. పర్యవేక్షక సిబ్బంది ఎఫెక్టివ్ మానీటరీశీ గ్ చేస్తూ వారి వారి ఏరియాలో ప్రజలకు కీటక జనీ త వ్యాధులపై ,సీజనల్ వ్యాధులపై విస్తృతంగా అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా పాత ఫైలేరియా వ్యాధిగ్రస్తుల జాబితాను సవరిస్తూ చనిపోయిన వారిని డిలీట్ చేసి సవరించిన జాబితాను డిఎంఓ కు డిఎంహెచ్ఓ కు సమర్పించాలని అన్నారు. ఈ 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించే 30 రోజుల కార్యక్రమానికి సంబంధించి ప్రతిరోజు రిపోర్టు సమర్పించవలసి ఉంటుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిఎంఓ డాక్టర్ వినయ్ కుమార్,ఏ ఎం ఓ షేక్ సలీం, సబ్ యూనిట్ అధికారులు, పర్యవేక్షక అధికారులు, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి డిమాండ్... భునేకర్ సంతోష్..

బాన్సువాడ, ఏప్రిల్ 16, ప్రజాగళం. బాన్సువాడ కేంద్రంలో తెలం గాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కామారెడ్డి జిల్లా కార్యనిర్వాహక సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షు డు భునేకర్ సంతోష్ మాట్లా డుతూ ఉపాధ్యాయుల సమ స్యలను వెంటనే పరిష్కరిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ముఖ్యంగా పెండింగ్ బిల్లులు, డీఏలు, పీఆర్సీ, సీపీఎస్ విధానం రద్దు, సాధారణ బదిలీలు, కేజీబీవీ మరియు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులసమస్యలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదే సందర్భంగా టీజీఈ జేఏ సీ ప్రకటించిన కార్యాచరణలో భాగంగా ఈ నెల 17న జిల్లా వ్యాప్తంగా మండల తహసీల్దా ర్ మరియు రెవెన్యూ డివిజన ల్ కార్యాలయాలలో వినతి పత్రాలు సమర్పించనున్నట్లు తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరి ష్కారంలో నిర్లక్ష్యం సరికాదని పేర్కొన్నారు.ప్రభుత్వ జాప్యం వల్ల రిటైర్డ్ ఉద్యోగులు, ప్రస్తు తం సేవలో ఉన్న ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం మానవతా దృక్పథంతో సమస్యలను పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో ఏబీఆర్ఎస్ఎం ప్రతినిధి పాలేటి వెంకట్రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు




రవీంద్రనాథ్, రమేష్ కుమార్, రాఘవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్య నారాయణతో పాటు లక్ష్మీ పతి, జనార్ధన్, వేదప్రకాశ్, శివకాంత్, కృష్ణ, తారచంద్ మరియు వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శు లు పాల్గొన్నారు.